ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 188 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 18 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# సింగరేణి కార్మికులలకు దీపావళి బోనస్..



### అక్టోబర్ 18న ఒక్కొక్కరి ఖాతాలో లక్షా 3 వేలు

హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు తెలిపింది. దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పి.ఎల్.ఆర్) స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ ,ఎండీ శ్రీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు . అలాగే ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు, సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులు.

# నేడు రాష్ట్ర బంద్

## బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు

### బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు.






హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉ న్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్

..మిగతా 2లో




### బీసీ రిజర్వేషన్ల కోసం

# ఆంధ్రాలో జెఏసి

### బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి

విజయవాడ అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

# నామినేషన్ దాఖలు




### యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీ

### పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్

హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి

..మిగతా 2లో




### గ్రీన్ కార్డ్ లాటరీలోనూ

# భారత్‌పై ఆంక్షలు

### 2028 వరకు యూఎస్ డెవర్సిటీ వీసా లాటరీకి దూరం

### భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

వాషింగ్టన్: ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ

..మిగతా 2లో

# అఖిలపక్ష, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

బీసీ రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. శనివారం జరిగే తెలంగాణ బంద్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా శ్రేణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# నేడు రాష్ట్ర బంద్

**మొదటి పేజీ తరువాయి...**

పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని



గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## బీసీల బంద్‌కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతు

### ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ ఇంచార్జ్ బి. రాములుయాదవ్




ఎల్ బి నగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతుప్రకటిస్తుందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు యాదవ్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాములు యాదవ్ మాట్లాడుతూ... హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 18న బంద్ జరపాలని బీసీ కుల సంఘాలు నిర్ణయించడం జరిగింది కావున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ ఈ బంద్ సంపూర్ణ మద్దతు తెలిపింది పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొంటారని తెలిపారు.. బీసీ సంఘాల నాయకుడు బిజెపి రాజ్యసభ సభ్యుడుఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడిపార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే విధంగా ఒత్తిడి తీసుకోవాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యేవిధంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.బీసీ సంఘాలతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని %దీ%. రాములు యాదవ్ అన్నారు... కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కొత్త డ్రామాకు తేడా లేపి పార్టీ పరంగా, మరియు పాత రిజర్వేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 18వ తేదీన నిర్వహించబడుతున్న బీసీల బంద్‌కుపార్టీ తరఫున పూర్తిస్థాయి మద్దతు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలను బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరారు.ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ బంద్ ద్వారా ప్రభుత్వం బీసీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాములు యాదవ్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు

**మొదటి పేజీ తరువాయి...**

నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడాను

నల్లగొండ అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)



మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు.ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.



## భూదాన్ భూములపై పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరఫున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్లు , ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్ పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో వారు అందులో ప్లాట్లుగా విభజించి, విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.

## జస్టిస్ గవాయిపై జాడీ చేసిన వ్యక్తులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గ ) అక్టోబర్ 17 ( ప్రభాత ఉదయం ) అల్వాల్ శుక్రవారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని వ్యతిరేకిస్తూ ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. దాడి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి శిక్షలు పడే విధంగా సుప్రీంకోర్టు జడ్జిలతో విచారణ జరిపి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. గవాయిపై దా డికి నిరసనగాఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశామన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూర స్వామి ,శివ ,రాజేష్ , రాజు, బాబు, వంశీ, మధు, ఆనంద్ సురేష్, క్రాంతి, కురుమయ్య, కృష్ణయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. 2021లో, 93,450 మంది భారతీయులు అమెరికాకు వలస రాగా.. 2022లో ఈ సంఖ్య 1,27,010గా ఉంది. ఇది అమెరికాకు వస్తున్న దక్షిణ అమెరికన్ (99,030), ఆఫ్రికన్ (89,570), యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. భారత్, చైనా వంటి దేశాల నుంచి నాసిరకం ఔషధాలు: అమెరికా సెనెటర్ ఆరోపణలు ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. వలసదారుల పెరోల్ ఫీజు 1,000 డాలర్లు.. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు.

# మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న జైపాల్ రెడ్డి

### సంఘం రాష్ట్ర కార్యదర్శి వనపల్లి జైపాల్ రెడ్డి

వేములవాడ, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)మున్సిపల్ కార్మికుల ను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘ%శీ% కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ మహాసభ వేములవాడ లోని గుమ్మి పుల్లయ్య భవన్ లో జరిగిన సమావేశానికి సంఘ%శీ% కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరైన్నారు.ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు అధ్యక్షతన జరిగిన మహాసభను ఉద్దేశించి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులందరినీ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి.పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న బడుగు బలహీనవర్గాలని అన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ చెప్పిన విదంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్,కార్మికునికి అమలు చేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. మున్సిపల్ లో పనిచేసే చెత్త సేకరణ చేసే డ్రైవర్లకు చదువుతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు మున్సిపల్ కార్మికులకు అధికారులే ఇప్పించాలని అన్నారు. చెత్త సేకరణ చేసే వాహనాలకు దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే కార్మికునికి ఇన్సూరెన్స్ రావడం లేదని, ప్రతి వాహనానికి సైతం ఇన్సూరెన్స్ అధికారులు చేయించాలని, ప్రమాదభీమా 25 లక్షలు ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని, బట్టలు, సబ్బులు, శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని, ప్రతినెలా వేతనాలు చెల్లించాలని, వారంలో ఒకరోజు దశల వారీగా పూర్తి రోజు సెలవు దినంగా వుండాలని, పండగ సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఎఐటిసి ప్రధాన కార్యదర్శి కడారి రాములు, కె.వి అనసూర్య, పండుగ పోషమల్లు పాల్గొన్నారు.

**సంఘం నూతన కమిటీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ సంఘం నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రతిపాదించడం జరిగింది. ముఖ్య సలహాదారులు అజ్జ వేణు, గౌరవ అధ్యక్షులు: కడారి రాములు, అధ్యక్షులు: సుంకపాక. పర్సరాములు, ఉపాధ్యక్షులు: పెంట నరేష్, గాజుల వజ్రవ్వ, తాండ్ర రాజేందర్, ప్రధాన కార్యదర్శి: పందుల మల్లేశం, సహాయ కార్యదర్శిలు: పిట్టల రాజశేఖర్, సహాయ కార్యదర్శులు: ముప్పిడి తిరుపతి, నామాల వేణు, తాండ్ర నర్సవ్వ, పెంట రాజవ్వ, కోశాధికారి: పెంట భారతమ్మ, కౌన్సిల్ సభ్యులు: వాల్మీకి ఊర్మిల, ఎదురుగట్ల దుర్గయ్య, బండ లక్ష్మన్, పెరుమని నాగరాజు, గాజుల చంద్రయ్య, సుంకపాక నరేష్, గుడిసె రాజయ్య, గద్దపాక మహేష్, కుమ్మరి రాజేష్, కుమ్మరి నారాయణ, సంగెపు రాజు, కుంటాల హరీష్, నమిలికొండ రఘు, పెంట గట్టవ్వ, ఎడ్ల భాబు,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో విజయోస్తు 2.0

### టార్గెట్ ఏ 1 ర్యాంక్ .. ప్రతి విద్యార్థి పాస్ కావాలి

### రాష్ట్ర స్థాయి లో జిల్లా కి మంచి పేరు రావాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



విజయోస్తు 2.0 కార్యక్రమం లో జిల్లా విద్యా అధికారులతో సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం): జిల్లా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కావాలని, అన్ని అంశాల్లో రాష్ట్ర స్థాయి లో మెరుగైన స్థానం లో జిల్లా నిలబడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజయోస్తు 2.0, పదవ తరగతి పరీక్షలు, డిజిటల్ లర్నింగ్ కరిక్యులం, లైబ్రరీ, తదితర అంశాల మీద శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ఏంఈఓ, ప్రధానోపాధ్యాయులతో సమీక్షా చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి,ఈ విద్య సంవత్సరం కి సంబందించి,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా ను మొదటి స్థానం లో నిలబెట్టాలన్నారు. ఇందుకు విజయోస్తు 2.0 కార్యాచరణ పక్కాగా ఉండాలని, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థి పరీక్ష రాసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా లో 5700 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారని.... విరందరు పరీక్ష ల్లో ఉత్తీర్ణత సాధించేలా టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్పెషల్ క్లాస్ లు నిర్వహించడం, సిలబస్ పూర్తి చేయడం,పేరెంట్స్ మీటింగ్ లు పెట్టడం తదితర అంశాల తో కూడిన కార్యాచరణ ను రూపొందించాలన్నారు.నిరుపేద విద్యార్థులకు విద్య అందించే విషయం లో....నిర్లక్ష్యం గా ఉండే వారిని సహించేనది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు.జిల్లా విద్య వ్యవస్థ ఇంకా మెరుగు పడాలని... నిరుపేద విద్యార్థుల కి మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఉన్నత మైన భోధన అందాలన్నారు.ఏంఈఓ లు, కాంప్లెక్స్ లెవల్ ప్రధానోపాధ్యాయులు రెగ్యులర్ గా స్కూల్స్ ని విజిట్ చేసి, పాఠ్యంశాల భోధన తీరును అలాగే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలన్నారు.ఆన్లైన్ లో ప్రతీ విద్యార్థి, టీచర్ ల ఫెషియల్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా రిజిస్ట్రేషన్ ను వంద శాతం పూర్తి చేయాలన్నారు.డిజిటల్ విద్యా, విద్యార్థులకు జ్ఞానాన్ని అలాగే నైపుణ్యాలను సమర్థవంతంగా అందిస్తుందని, ఉపాధ్యాయులు ఆ దిశగా అప్ గ్రేడ్ అవ్వాలన్నారు.ఖాన్ అకాడమీలో విద్యార్థులందరినీ రిజిస్టర్ చేపిచ్చి, తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి విషయం తెలియపరచి.. ఇంటి వద్ద మ్యాథ్స్, సైన్స్ క్లాసులలో వారానికి కనీసం మూడుసార్లు లాగిన్ అయ్యేటట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు.దీని ద్వారా నాలుగు నెలల్లో విద్యార్థులకు 36 రకాల నైపుణ్యాలు అందుతాయన్నారు.దిక్సూచి కార్యక్రమం విజయవంతం కావాలని, అందుకు ప్రతి పాఠశాలలో దిక్సూచి తరగతులను తప్పకుండా నిర్వహించాలని, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులకు అందించిన హెల్త్ కార్డులో తెలిపిన అన్ని పరీక్షలు జరిగేలా స్థానిక మెడికల్ అధికారులతో సమన్వయము చేసుకొని పరీక్షలన్ని మిషన్ డ్రైవ్ లో నెల రోజుల్లో వేగవంతం గా పూర్తి చేయాలన్నారు.పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ల ఆధారం గా విద్యార్థులకు మెడిసన్స్ ను అందించాలన్నారు.చెస్ నెటవర్క్ అనే ఎన్జిఓ ప్రతినిధులు సుధీర్ కోదాటి, సంజయ్, హరి, రాజన్న 25 ప్రభుత్వ స్కూల్ లకు 4 చొప్పున చెస్ బోర్డు లను అందించారు.ఈ సమావేశం లో డిఆర్డీఓ వసంత, అసిస్టెంట్ డైరెక్టర్ సత్య నారాయణ మూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి నాగరాజు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, జిసిడిఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పంటల వివరాల నమోదు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం):పంటల వివరాల నమోదు చేయించడం తప్పనిసరని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి ఇది తప్పనిసరి ఆధారమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.రైతులు తమ పంటల వివరాలను తప్పనిసరిగా "పంటలను ఆన్‌లైన్" పద్ధతిలో నమోదు చేయించుకోవాలన్నారు. సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారుల (ఎఈఓ ల) ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పంట నమోదును పూర్తి చేయాలన్నారు.నమోదు చేయవలసిన పంటలు ప్రధాన, వాణిజ్య పంటలన్నిటిని నమోదు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.వరి, పత్తి, మొక్కజొన్న, కందులు, ఆయిల్‌పామ్ తోట పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు మొదలైన, ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు సంబంధించిన పంట వివరాలు సమయానికి నమోదు చేయాలని, ఈ నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మకాలు చేయగలుగుతారన్నారు.పంట నమోదు చేయని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోతమ ఉత్పత్తిని అమ్మకానికి అనుమతి పొందరని,ప్రతి రైతు తమ ఎఈఓ ని సంప్రదించి పంట నమోదు పూర్తి చేయాలన్నారు.అవసరమైతే మండల వ్యవసాయ కార్యాలయం వద్ద సహాయం పొందవచ్చున్నారు.పంట నమోదు ద్వారానిజమైన రైతుల వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని,ప్రభుత్వ కొనుగోలు ఏర్పాట్లు సకాలంలో జరుగుతాయన్నారు.దోపిడీ, నకిలీ నమోదు లాంటి సమస్యలు నివారించవచ్చునిరైతులు కనీస మద్దతు ధర లాభాలను సులభంగా పొందగలుగుతారన్నారు.అందువల్ల, 100 శాతం పంట నమోదు సాధించడానికి గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.



దీపావళి వేడుకల్లో పాల్గొన్న టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్

# విద్యుత్ సిజిఎం (ఫైనాన్స్) కార్యాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మీదేవి పూజలు

హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం) విద్యుత్ సిజిఎం (ఫైనాన్స్) కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన లక్ష్మీదేవి పూజల్లో టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్, డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్) నరసింహులు, సిజిఎం (ఫైనాన్స్) సుధా మాధురి, విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ, జీఎం (ఫైనాన్స్) మంజుల, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత పై హర్షం

### ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ ముజాహీద్

గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్), అక్టోబర్ 17(ప్రభాత ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సడలించడంపై ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ ముజాహీద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ మార్పుకు శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు అభినందనలు తెలియజేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో చాలామంది ఈ నిబంధన కారణంగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కోల్పోయారని, ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో సముచితమైన న్యాయమని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, తదితర పాలకవర్గాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనా, ఈ చట్ట సవరణ స్థానిక సంస్థల రాజకీయాలపై ప్రభావం చూపుతుందనీ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు కావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### పోషక ఆహార నియమాలను పాటించాలి:స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



పోషణ మాసం ముగింపు సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రం లోని ఎంఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం ముగింపు సమావేశాన్ని స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.బిడ్డ తల్లి కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా...పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు.

అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని... వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని, తెల్లటి అన్నం తినడం వల్ల రక్తము రాదని, ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు, బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు.

గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు.మహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని,గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని ఇతరులు వినియోగం చేసుకోవద్దని, నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు.ప్రి ప్రైమరీ విద్య కి సంబందించి,ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్థమవుతుందో, అలాగేఅంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు.గ్రామాల లోని విద్యార్థులుప్రయివేట్ పాఠశాల లకు వెళ్ళకుండా నర్సరీ స్థాయి నుండే ప్రభుత్వ పాఠశాల కు వచ్చేలా ప్రతీ టీచర్ కృషి చేయాలన్నారు.గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చివరగా... స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.. గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు.అలాగే, ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు, ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీ వో గోపిరామ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా పంచాయతీ అధికారి, సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ధరూర్, అక్టోబర్17(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం అల్వాల్ పాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ పదోన్నతితోజడ్పీహెచ్ఎస్ ఎల్కూర్ (మల్దకల్ మండలం) కు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నీలావతి ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మమ్మ,గ్రామ పెద్దలు బి.ప్రతాప్ రెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రవీణ్ కుమార్ బోధనలో నిబద్ధత, క్రమశిక్షణ, మరియు విద్యార్థుల పట్ల చూపిన ప్రేమపాఠశాలకే ఆదర్శమని ప్రశంసించారు.విద్యా ప్రస్థానంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమారి, శైలజ, ఆంజనేయులు,షబానా, శివకుమార్, సైదన్న, గ్రామ యువకులు రాజు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లలకు వీడ్కోలు పలికిన కాంగ్రెస్ యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి

# ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం) : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామక దరఖాస్తులు స్వీకరించడానికి జనగామ జిల్లాకు ఏఐసీసీ, టిపిసిసి అబ్జర్వర్లుగా వ్యవహరించిన దేబాసిస్ పట్నాయక్, వరుణ్ గౌడ్ లు శుక్రవారం జిల్లా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరణ పూర్తి చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా పర్యటన ముగించుకొని తిరిగి వెళ్ళుతున్న క్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి వారిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, పెంబర్తి గ్రామ నాయకులు భాను, వెంకటేష్, ప్రభాకర్, రాజు, అరవింద్ గౌడ్, శ్రీను, రమేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో శ్రీలక్ష్మీదేవి పూజలో పాల్గొన్న ఎస్ ఇ చంద్రశేఖర్ తో అధికారులు ,సిబ్బంది



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్, ఎస్ ఈ శ్రీరామ్మోహన్

# విద్యుత్ కార్యాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మీదేవి పూజలు

మెహదీపట్నం, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం) మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. సర్కిల్ అకౌంట్ ఆఫీసర్ మురళి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన లక్ష్మీదేవి పూజల్లో ఎస్ ఈ చంద్రశేఖర్, ఎస్ ఏ ఓ ఎంపీ రవికుమార్, అకౌంట్స్ ఆఫీసర్ మనోహర్, డిఇ (టెక్నికల్) రాంబాబు,అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు కృష్ణయ్య, రాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు...


నానల్ నగర్ చౌరస్తాలో గల రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. టీజీ ఎస్పీడీసీఎల్ ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్, జిఎం అంజయ్య, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్, రాజేంద్రనగర్ డివిజన్ డి ఈ పి రత్నాకర్ రావు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ లు కొండారెడ్డి, శేఖర్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు రాజేష్ కుమార్, మంజుల, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది లు పాల్గొన్నారు.

# నేటి బిసి సంఘాల బందును విజయవంతం చేయాలి: అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎస్ వెంకటేష్



రాజేంద్రనగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం) తెలంగాణ బంద్ నిర్వహిస్తున్న బీసీ సంఘాలకు బిజెపి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తెలిపారు. శనివారం బస్ డిపోలు విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని ఆయన కోరారు. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు.

# నేడు కాటే దాన్, మైలార్ దేవుపల్లి, శివరాంపల్లి, హిమాయత్ సాగర్, కిస్మత్‌పూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని లక్ష్మీగూడా విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లక్ష్మి గూడ గ్రామం, హౌసింగ్ బోర్డ్ కాలనీ,, బాలాజీ నగర్, శమా టెంట్ హౌస్, గణేష్ నగర్, టీఎన్జీఓస్ కాలనీ, అమ్మ గార్డెన్, ఫైనియర్ స్కూల్ ప్రాంతాలలో పెద్ద సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ నియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**మైలార్ దేవుపల్లిలో...**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వినాయక నగర్, అలీనగర్, అయేషా కాలనీ, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, మైలార్దేవ్పల్లి గ్రామం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొగల్ కాలనీ, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, పల్లె చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు అలీనగర్, తమిళ్ బస్తి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శివరాంపల్లి సెక్షన్ పరిధిలో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని పహడి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు సులేమాన్ నగర్, పహడి, చింతల్ మెట్ కొంత భాగం, హబీబ్యా మజీద్, నాన మజీద్, బిలాల్ కేఫ్, జెడ్ జెడ్ కేఫ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరమేష్ హెూటల్, వెస్ట్ ఎండ్ కాలనీ, హైదర్ షాకోట్, శాంతినగర్, హిమగిరి కాలనీ రోడ్ నెంబర్ 1 నుండి ఏడు వరకు, లక్ష్మీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మర మత్తుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగున్నర వరకు దర్గా విద్యుత్ పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని హిమాయత్ సాగర్, చాపల బండి, ఎస్సీ బస్తి, కట్టకింది డి టి ఆర్, మినిస్టర్ హౌస్, వడ్డెర బస్తి, కేకే నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు గంధం గూడ, ఫీల్ గుడ్ హెూమ్స్, కేకే నగర్, ఫేస్ టు, తిరుమల హిల్స్, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు రాధా నగర్ ఫేస్-1,2, పద్మశ్రీ హిల్స్, నర్సారెడ్డి రోడ్డు నంబర్ ఒకటి నుండి పది వరకు, ఇంద్రారెడ్డి 60 గజాలు, అబ్బార్ కాలనీ, పీరం చెరువు విలేజ్, కేకే కన్వెన్షన్, ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్ఛేషన్ పరిధిలో మిలిటరీ-2 విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు నుండి రెండున్నర గంటల వరకు పి అంటీ కాలనీ, ఏబిసిడి, స్పెషల్ బ్లాక్, విశ్వాస నగర్ టౌన్షిప్, మ్యాపులే టౌన్, హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 10:30 వరకు తిరుమల గార్డెన్, బండ్లగూడ విలేజ్, శివాలయం టెంపుల్, ఆర్మీ, పద్మశ్రీ హిల్స్, మ్యాప్ టౌన్-2, పావని హార్మోన్స్, సాయి శక్తి, ప్రశాంతి నగర్, వెంకటేశ్వర కాలనీ, స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్ఛేషన్ పరిధిలోని పి ఎన్ టి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు పి అండ్ టీ కాలనీ, వై జంక్షన్, ఏ బి సి బ్లాక్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, హయ్యర్ ఎంక్లేవ్, పోచమ్మ గుడి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఆర్ వి నిర్మాణ్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్నార్టై, మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఏ ఆర్ ఎస్ కాలనీ, ఎన్నార్టై టౌన్ షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సీఎల్ విల్లాస్, పూజ విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, రెండు గంటల నుండి మూడు గంటల వరకు బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్ఎం మైసమ్మ ప్రధాన రహదారి, ఖాళీగా మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శ నగర్ రోడ్ నెంబర్ 1, 5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంతినగర్ కమ్యూనిటీ హాల్, భారతీనగర్, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక్ నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, కృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విలాస్, ఓ ఎన్ వై ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు ధాత్రి ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీనివాసం ఎంక్లేవ్, ఓంనగర్, ధాత్రి ఎంక్లేవ్, ఆనంద నగర్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని గగన్ పహాడ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:00 నుండి 11:30 వరకు శివాజీ నగర్ కాలనీ, పద్మశాలి పురం విద్యుత్ ఫీడర్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ, పద్మశాలి పురం, మధువన్ కాలనీ, 60 ఇయర్స్ రోడ్ , మధుబన్ బస్ స్టాప్ , 11 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు అంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## నడుస్తున్న కారులోంచి మంటలు



బుద్వేల్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం) : మైలార్దేవుపల్లి రోడ్డులో ఓ డస్టర్ కారు లో శుక్రవారం మంటలు చెలరేగాయి. పటాన్ చెరువు కు చెందిన శ్రావణ్ ఏపీ31 సీక్యూ2111 నెంబరు డస్టర్ కారులో శుక్రవారం మైలార్దేవుపల్లి వచ్చాడు. కారు నడుస్తున్న సమయంలో మంటలు వచ్చాయి. కారును రోడ్డుపైనే అపి ఆయన కారు దిగిపోయాడు. డస్టర్ కారు ముందు బాగం పూర్తిగా కాలిపోయింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మైలార్దేవుపల్లి పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## నేడే బీసీ జే ఏ సీ ఇచ్చిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలి...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గం ) అక్టోబర్ 17 ( ప్రభాత ఉదయం ) నేడే బి సి జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలి. శుక్రవారం అల్వాల్ జే ఏ సీ వారు మీడియాతో మాట్లాడుతూ... బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, ఈ నెల 18 (అక్టోబర్ )న బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అల్వాల్ బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మెమెంతో మాకంత అన్న నినాదంతో బీసీ జనాభా ప్రాతిపదికన 56 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ శాసన సభలో చేసిన తీర్మానం మేరకు 42 శాతమైనా రిజర్వేషన్లు వస్తాయనుకుంటే, కోర్టు అడ్డుకోవడం శోచనీయం అన్నారు. బీసీలు రాజకీయ రంగాలలో రావాలంటే రిజర్వేషన్లు ఎంతో అవసరమని వారు చెప్పారు. నేటి బంద్ కు మద్దతు ఇవ్వాలని వారు వ్యాపార సంఘాలు, ఆర్టీసీ, ఉద్యోగులు, విభిన్న వర్గాల ప్రజలకు కోరారు. మీడియాతో మాట్లాడిన వారిలో అల్వాల్ మండల బీసీ జేఏసీ నాయకులు సంతోష్ సాగర్, అశోక్, రామగిరి ప్రకాష్, కోలా జనార్ధన్, బత్తినీ నరసింహ గౌడ్, రాములున్నారు.



ఓయూ కాలనీ నూతన అధ్యక్షుని తో పాటు సభ్యులను సత్కరించిన కాలనీవాసులు

## ఓయూ కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతా : నూతన అధ్యక్షులు నోముల మహేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( పోచారం మున్సిపాలిటీ ) అక్టోబర్ 17 ( ప్రభాత ఉదయం ) పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగుడ ఓయూ కాలనీ లోని కాలనీ అసోసియేషన్ను తన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్ష ఎన్నికలలో భారీ మెజార్టీ సాధించి కాలనీ అధ్యక్షులుగా నోముల మహేందర్ రెడ్డి అలాగే ఓయూ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మన్ తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, సభ్యుల, దేవాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవములు శుక్రవారం ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమనకు చీఫ్ అడ్వైజర్ గా మాజీ ప్రెసిడెంట్ సయ్యద్ రషీద్, ఏడుకొండలు, ఎండి యూసుఫ్ కాలనీ ఉపాధ్యక్షులుగా.. వెంకటేష్ నాయక్, ఎండి అబ్దుల్ హమీద్, ఎన్. సత్యనారాయణ. జనరల్ సెక్రటరీగా ఎండి అబ్దుల్ మఖసూద్ .జాయింట్ సెక్రటరీలుగా.. రవీందర్ గౌడ్, సయ్యద్ సమీర్ ట్రెజరరగా జి .రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా ఆర్. విద్యాసాగర్ రెడ్డి, రవి నాయక్, వీరారెడ్డి, కుమార్, దండ వెంకటరెడ్డి, సురేష్, సాయి రెడ్డి, జైపాల్ రెడ్డి, అన్వర్, అంజాద్ ఖాన్లు పాల్గొన్నారు. అదే విధంగా దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ వంచ ఉపేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆకుల మోహన్, జాయింట్ సెక్రెటరీ సోలిపురం మోహన్ రెడ్డి, ట్రెజరర్ గా కె. రామకృష్ణారెడ్డి కార్యవర్గ సభ్యులుగా డి. కొండల్ రెడ్డి. ఏ. సత్యనారాయణ .జి. భూపాల్ రెడ్డి, కోట్ల నందు, తీపి రెడ్డి మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్. సంతోష్ ,చీఫ్ అడ్వైజర్ గా ఆనంద్ శంకర్ లను నియమించినట్లు వారు వెల్లడించారు.








## రేతిబౌలి విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మీదేవి పూజలు


మెహదీపట్నం, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం) మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల రేతిబౌలి విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ పూజల్లో విద్యుత్ సెంట్రల్ సర్కిల్ ఎస్ ఏ ఓ సమ్మయ్య, అకౌంట్ ఆఫీసర్ శ్రీకాంత్, మెహదీపట్నం డివిజన్ డి ఈ శ్రీధర్, ఏ డి ఈ బిక్కు నాయక్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

## రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో రక్తదాన శిబిరం

బుద్వేల్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అధ్వర్యంలో పీవీ నర్సింహ్మారావు మెమోరియల్ ట్రస్టు సౌజన్యంతో శుక్రవారం రాజేంద్రనగర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ కె సతీష్ కుమార్ పాల్గొని రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రొఫెసర్ కె రామచంద్రారెడ్డి, ప్రొఫెసర్ అమృత్ కుమార్, ప్రొఫెసర్ అమరేశ్వరి, డాక్టర్ కె కవిత, ప్రొఫెసర్ సుజాత, డాక్టర్ చైతన్య, అనిత లు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేస్తున్న డాక్టర్ లు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి: కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ( ప్రభాత ఉదయం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై, వనమహోత్సవం ఎన్ఆర్ఇజిఎస్, పారిశుద్ధ్యం , ఇందిరా మహిళా శక్తి తదితర అంశాలపై కలెక్టర్ సి నారాయణ రెడ్డి శుక్రవారం ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు,మున్సిపల్ కమిషనర్లు, ఏపిఎమ్ లతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని అడిగారు. ప్రభుత్వం వెంటదివెంట బిల్లులను మంజూరు చేస్తూ, తగిన తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించడానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. నిరుపేద వారికి డి ఆర్ డి ఏ ద్వారా రెండు లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు నిజమైన వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సమైక్య గ్రూపుల ద్వారా మహిళా శక్తి రుణాలను అందించేందుకు ఇటుకలు, సెంట్రింగ్ బాక్సులు తయారీదారులకు అందించేలా ప్రతి గ్రూపుల్లో రెండు యూనిట్లను యూనిట్లను ఎంపిక చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ నవంబర్ 1 నుండి ప్రతి గ్రామ, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో ఇన్స్టిట్యూట్లో వైకుంఠ ధామాలలో, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి అయ్యేలా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను పరిశీలించుటకు టీంలు ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. అర్బన్ ఆవాస్ యోజనా గ్రామీణ పథకం ద్వారా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## బీసీలు చేపట్టిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

### బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులుబర్ల దేవేందర్ ముదిరాజ్.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపాలిటీ ) అక్టోబర్ 17 ( ప్రభాత ఉదయం ) :- ఘట్కేసర్లో బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్ల దేవేందర్ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ బీసీలు చేపట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల బందును విజయవంతం చేయాలని అన్నారు. బర్ల దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పట్టణానికి బర్ల దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ బిసి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందించినట్లు చెప్పారు. ఈనెల 18వ తేదీన బీసీల తలపెట్టిన బందును విజయవంతం చేయాలని దేవేందర్ ముదిరాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా వ్యాపారలు విద్యాసంస్థలు బందును విజయవంతం చేయాలని బర్ల దేవేందర్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. తెలుగు బిసి ఆత్మగౌరవం కోసం తలపెట్టిన ఈ బందును విజయవంతం చేయడానికి అందరు సహకరించాలని ఆయన కోరారు

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మార్పీఎస్




బుద్వేల్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం): భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జెస్టిస్ బి ఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్.ఆర్.పీ.ఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కారిక్రమములో నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ, ననా గారి రాంచందర్ మాదిగ, లింగని కృష్ణ మాదిగ, శ్యామల జగదీశ్వర్(జ్యోతి ), పోయిల జీవన్ దాస్, మంగలారం శ్రీనివాస్, శ్యామల గంగాధర్, గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం,వీర్లపల్లి నవీన్, అప్పారెడ్డి గూడెం మహేందర్, లేవిరాజ్, నాని, చంద్ర శేకర్, జోగి శ్రీనివాస్, జోగి శేఖర్,అనిల్ కుమార్, ఎ. బాబురావు, వెంకటరమణ, నరేష్, నవీన్, కరన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608